www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 9 జనవరి 2023
5
వైఎస్ఆర్

చరిత్రను బతికించుకుందాం

కడప అర్బన్ : చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు యువ పరిశోధకులు ముందుకు రావాలని ప్రముఖ చరిత్రకారులు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ ఉద్ఘాటించారు. రెండు రోజుల 45వ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సెషన్స్ ఆదివారం సాయంత్రం ముగిశాయి. రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధకులు వందమంది పరిశోధన పత్రాలను సమర్పించారు. లోకల్ సెక్రటరీ ఆచార్య కంకణాల గంగయ్య నేతృత్వంలో నిర్వహించిన హిస్టరీ కాంగ్రెస్ ముగింపు సభలో ఆచార్య వకుళాభరణం రామకృష్ణ మాట్లాడుతూ చరిత్ర ప్రమాదంలో పడిందని దానికి జీవం పోయాల్సిన బాధ్యత పరిశోధకులపై, నేటి యువతపై ఉందన్నారు. సదస్సుల విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరిశోధన పత్రాలు సమర్పించిన పరిశోధకులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మార్కెట్‌ను మరింత చేరువ చేస్తాం

- పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకుంటాం
- ఇ-నామ్‌తో ఆధునీకరణ వేగవంతం
- 74 మార్కెట్ యార్డుల్లో క్రయవిక్రయాలు
- 259 గోడౌన్లలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ
- రీజినల్ జాయింట్ డైరెక్టర్ చల్లా రామాంజనేయులు వెల్లడి

ముఖాముఖి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మార్కెట్‌ను రైతులకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఇ-నామ్ వంటి ఆధునిక వ్యవస్థ కారణంగా రీజియన్ పరిధిలోని రైతుల దగ్గరకు దేశీయ మార్కెట్ అందుబాటులోకి తేగలిగాం. ఫలితంగా దేశంలో ఏ వ్యవసాయ ఉత్పత్తులకైనా మార్కెట్లో ఎటువంటి గిరాకీ ఉందో ముందుగానే తెలుసుకునే అవకాశం కలిగింది. రాయలసీమ రీజియన్ పరిధిలో 74 మార్కెట్‌యార్డులను అందుబాటులోకి తేవడమైంది. జిల్లాలో ప్రతి ఏటా పత్తి ఎంఎస్‌పి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. 259 గోడౌన్లలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకుని, మెరుగైన ధర లభించినప్పుడు విక్రయించుకునే అవకాశం ఉందని పేర్కొంటున్న, రాయలసీమ రీజియన్ జాయింట్ డైరెక్టర్ చల్లా రామాంజనేయులుతో ప్రజాశక్తి ముఖాముఖి...

మార్కెట్ తీరుతెన్నుల గురించి చెప్పండి?

రాయలసీమ రీజియన్ పరిధిలో 74 మార్కెట్‌యార్డులు ఉన్నాయి. కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని మార్కెట్ యార్డుల ద్వారా ఇ-నామ్ తదితర సేవల ద్వారా మెరుగైన సేవల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నాం.

మార్కెట్ లావాదేవీల ఆదాయ, వ్యయాల గురించి తెలపండి?

రీజియన్ పరిధిలో గతేడాది మార్కెట్ లావాదేవీల ద్వారా రూ.110 కోట్లు ఆదాయం లభించాల్సి ఉంది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడు క్వార్టర్ల సమయానికి రూ.120 కోట్ల ఆదాయ లక్ష్యానికి అనుగుణంగానే రూ.75 కోట్ల మేరకు సమకూరింది. మిగిలిన మూడు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నాం.

గోడౌన్ల సామర్థ్య వివరాలు తెలపండి?

రాయలసీమ రీజియన్ పరిధిలో 259 గోడౌన్లు ఉన్నాయి. 2,11,735 టన్నుల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. కడపలోని 39 గోడౌన్లలో 30,315 టన్నులు, అనంతపురంలోని 44 గోడౌన్లలో 30,120 టన్నులు, చిత్తూరులోని 18 గోడౌన్లలో 17,950 టన్నులు, కర్నూలులోని 32 గోడౌన్లలో 35,940 టన్నులు, నంద్యాలలోని 41 గోడౌన్లలో 41,600 టన్నులు, తిరుపతిలోని 34 గోడౌన్ లో 27, 100 టన్నులు, అన్నమయ్యలోని 21 గోడౌన్లలో 9,160 టన్నులు, సత్యసాయి జిల్లాలోని 30 గోడౌన్లలో 19,650 మెట్రిక్ టన్నుల మేర వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునే అవకాశం ఉంది.

అధిక ఆదాయాన్ని ఆర్జించే మార్కెట్ గురించి తెలపండి?

రీజియన్ పరిధిలో అత్యధిక ఆదాయం ఆదోని మార్కెట్ యార్డు ద్వారా సమకూరుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ. 16 కోట్ల ఆదాయం సంపాదించింది. ఇక్కడికి కర్నాటకలోని రాయచూర్, తెలంగాణాలోని గద్వాల్ తదితర ప్రాంతాల నుంచి సరుకుల లావాదేవీలు ఉన్నాయి. ఫలితంగా ఆదోని మార్కెట్‌యార్డుకు అత్యధిక ఆదాయాన్ని సమకూర్చుతోంది.

చెక్‌పోస్టుల వివరాలు, ఉనికి గురించి తెలపండి?

రాయలసీమ రీజియన్ పరిధిలో 155 చెక్‌పోస్టులు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 32, చిత్తూరులో 60, కడపలో 28, కర్నూలు జిల్లాలో 35 చెక్‌పోస్టులు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా చెక్‌పోస్టుల ద్వారా సెస్సుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గింది.

సిసిఐ ఏర్పాటు గురించి వివరించండి?

ప్రొద్దుటూరులో సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్న మాట వాస్తవమే. జిల్లాలో పత్తి పంటను పెద్దఎత్తున సాగు చేయడం తెలిసిందే. ప్రతి ఏటా పెద్దఎత్తున దిగుబడుల నేపథ్యంలో ప్రొద్దుటూరు సిసిఐ కేంద్రాన్ని సీజన్ సమయంలో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి సేకరణ చేపడుతోంది. ఇటీవల ఆర్‌బికె వ్యవస్థ అందుబాటులోకి రావడం ద్వారా ఆర్బీకేల ద్వారా సేకరించిన పత్తిని మిల్లర్లకు సరఫరా చేయడం జరుగుతోంది. సిసిఐ ఏర్పాటుపై స్పష్టత రావాల్సి ఉంది.

మార్కెట్ల తీరుతెన్నులను వివరించండి?

రాయలసీమ రీజియన్ పరిధిలోని మార్కెట్లలో అత్యధికంగా ఆదోని మార్కెట్‌లో వ్యాపార కార్యకలాపాలు సాగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పత్తి, వేరుశనగ, కందులు, పసుపు, టమోటో, మామిడి, కూరగాయలు, వాము పంటల క్రయవిక్రయాల జోరు కొనసాగుతోంది.

ప్రశాంతంగా ఎపిపిఎస్‌సి పరీక్ష

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షను కలెక్టర్ వి.విజయ రామరాజు ఆదేశాలు, సూచనలతో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తెలిపారు. జిల్లాలో 19 కేంద్రాలలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించిన పరీక్షకు మొత్తం 8024 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరిగిన పరీక్షకు 5746 మంది హాజరు కాగా, 2278 మంది గైరుహాజరు అయ్యారు. అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించిన పరీక్షకు 5723 మంది హాజరు కాగా, 2301 మంది గైరుహాజరు అయ్యారని పేర్కొన్నారు. వివేకానంద మహిళా డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి తనిఖీ చేశారు. ఈ పరీక్షను పటిష్టంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా , డివిజన్ స్థాయి అధికారులను లైజన్ అధికారులను నియమించారన్నారు. తాను లైజన్ ఆఫీసర్‌గా పనిచేసిన వివేకానంద మహిళా డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలల్లో పర్యవేక్షిస్తూ, పటిష్ట సెక్యూరిటీ మధ్య పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్డీవో తెలిపారు.

పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి

ముఖ్యమంత్రి మాట తప్పకూడదు : యుటిఎఫ్

ప్రజాశక్తి- కడప అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకమునుపు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లు దండుకునే విధంగా సిపిఎస్ రద్దు చేస్తానంటూ పాదయాత్రలో అడుగున హామీలు గుప్పించి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సిపిఎస్ రద్దు ఊసెత్తకపోవడం శోచనీయమని, ఆయన మాట తప్పకూడదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి పోతుల నాగరాజుకు మద్దతుగా ఆదివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో 5 కె వాక్ నిర్వహించారు. ముఖ్యమంత్రి వచ్చిన హామీ నెరవేర్చకుండా ఇంత మోసపూరితంగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయ బద్ధమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి అనుగుణంగా సిపిఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తూంటే దుర్మార్గంగా జిపిఎస్ అనే కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి పావులు కదుపుతున్నదని విమర్శించారు. పిఇటిస్ అండ్ ఎస్ఎ పిఇ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఒకరోజు పదవిలో ఉన్న నేటికీ పాత పెన్షన్ విధానాన్ని తీసుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో యుటిఎఫ్ తో కలిసి పోరాటాలు చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించేవరకు పోరాడుతామని ఆచరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మద్దతు ప్రకటించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్య మేరీ, రాష్ట్ర కౌన్సిలర్ సుజాత రాణి, ట్రెజరర్ నరసింహారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్, పిఈటిఅసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాజిద్, రమేష్ యాదవ్, యుటిఎఫ్ నాయకులు కిరణ్ కుమార్, బాబు, కరీముల్లా, శ్యాంసుందర్, దత్తు, అస్లాం, మధు, నరసింహారెడ్డి, శివశంకర్, వెంకటసుబ్బయ్య, దుగ్గిరెడ్డి, కేదార్నాథ్, రమణారెడ్డి, చెన్నకేశవ, గోపీనాథ్, అగ్గి రప్ప యాదవ్, ప్రకాష్, శివకుమార్ రాజు, శశిధర్, సుబ్బారెడ్డి, రఫీక్, మహేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బ్రౌన్ సమగ్ర ప్రగతికి కృషి : విసి

కడప అర్బన్ : పాఠకుల ప్రయోజనమే పరమావధిగా సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సమగ్ర ప్రగతికి కృషి చేశానని యోగివేమన విశ్వవిద్యాలయం వి సి ఆచార్య మునగల సూర్యకళావతి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపకులపతిగా ఆచార్య సూర్యకళావతి పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అధ్వర్యంలో ఆచార్య ఆమెను శాలువ, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగ సూర్యకళావతి స్పందిస్తూ తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించాక సి. పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. గ్రంథపాలకులు ఎన్. రమేశ్ రావు, అలుమ్ని అసోషియేషన్ అధ్యక్షులు డా. తుమ్మలూరు సురేష్ బాబు, సీమ పర్యాటక ప్రతినిధులు పంతుల పవన్ కుమార్, కొండూరు జనార్ధనరాజు, ఎస్. ఎం. బాష, లలితకళల విభాగం అధ్యాపకులు విసిని సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు జి.హరిభూషణ రావు, ఆర్.వెంకటరమణ, యం. మౌనిక, పి. నీలకంఠేశ్వర్, పి. చంద్రకిశోర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు తరలిరండి

కడప అర్బన్ : కార్మిక, కర్షక, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో ఈనెల 9న ఉదయం10 గంటలకు ఎంబి విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు బి. మనోహర్, దస్తగిరి రెడ్డి, అన్వేష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేటికీ కార్మికులు, కర్షకులు మూడు పూటలా తినడానికి తిండి లేనటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందలేదని, బడా బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ కంపెనీలకు దక్కాయని ఆయన అన్నారు. ఇ ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, రైల్వేలు తదితర నవరత్నాల లాంటి కంపెనీలు అన్నీ ప్రయివేటీకరణ చేస్తోందని ఆయన తెలిపారు.

పిసిసి డెలిగేట్స్ నియామకం

కడప : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి డెలిగేట్స్ నియామకం చేపట్టారు. కడప జిల్లా నుండి 14 మందికి ఇందులో చోటు దక్కింది. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు ఆధారంగా కొంతమందిని, నాయకత్వం ఆధారంగా మరికొంతమందిని ఏఐసిసి అధిష్టానం నిర్ణయించి పీసీసీ డెలిగేట్స్‌గా నియమించింది. కడప జిల్లా నుండి నరెడ్డి తులసి రెడ్డి, నీలి శ్రీనివాసరావు, కమలమ్మ, నజీర్ అహమ్మద్, బండి జకరయ్య, విష్ణుప్రీతం రెడ్డి, బొజ్జా తిరుమలేష్, వేలూరు శ్రీనివాసరెడ్డి, జి. శ్రీరాములు, సత్తార్, అన్వర్ బాష, పి. చంద్రశేఖర్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, సుబ్రమణ్య శర్మ ఉన్నారు.

45వ డివిజన్‌లో 'ఇదేమి ఖర్మ'

కడప అర్బన్ : టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆదివారం 45వ డివిజ న్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అమీర్ బాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, టిడిపి నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు, బాలదాసు, శ్రీనివాసులు, కోదండరాం, శివరాం, కొండా సుబ్బయ్య, జనార్ధన్, అంజి, కిరణ్ పాల్గొన్నారు. **వల్లూరు :** వైసిపి మూడున్నరేళ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యవసర ధరలను అమాంతంగా పెంచడంతో ఇదేమీ ఖర్మ తమకు అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆదినిమ్మాయిపల్లి, పుష్పగిరి గ్రామాల్లో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్ సర్కారు రైతుల నుంచి నేటి వరకు ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.

ఇదేమిఖర్మలో టిడిపి నాయకులు

బత్తల లింగమూర్తికి సన్మానం

కడప : బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల లింగమూర్తిని ఆదివారం ఎంకె కల్యాణ మండపంలో గౌడ అసోసియేషన్ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. గౌడ (ఈడిగ)2023 నూతన సంత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా కష్టపడితే కానీ ఇప్పుడు మనం బిసి భవనాన్ని నిర్మించుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో గౌడ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోతుల నాగరాజుకు 'రూట' సంపూర్ణ మద్దతు

కడప అర్బన్ : పశ్చిమ రాయలసీమ పిడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ ప్రకటించారు. ఆదివారం రూట కార్యాలయంలో పశ్చిమ రాయలసీమ పిడీఎఫ్ ఎం ఎల్ సి అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు మర్యాద పూర్వకంగా రూట నాయకులకు కలిశారు.చఈ సందర్భంగా రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బడుగు బలహీనవర్గాల, మైనారిటీల హక్కుల సాధన కోసం డాక్టర్ నాగరాజు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల సాధనకు కృషి చేస్తానని చెప్పారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీ కి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎం ఎల్ సి అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు రూట నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు ఇలియాస్ బాషా, రూట రాష్ట్ర నాయకులు షాహిదుల్ల, సత్తార్ ఫైజి, హాజీ అబ్దుల్ హకీమ్, మస్తాన్ వలి, ఫకృద్దిన్, సలాం, ఆయ్యూబ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహమ్మద్ ఇర్షాద్, జాకిర్ హుసేన్, ఆర్థిక కార్యదర్శి జుబేర్ పాల్గొన్నారు.

సెమీ ఫైనల్‌కు ఎపిఎస్‌పిడిసిఎల్ జట్టు

కడప : కాకినాడలో నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్లో వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచిన కడప ఎపిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం నిర్వహించిన మ్యాచ్‌లో అనంతపురం ఆపరేషన్ సర్కిల్ జట్టుపై కడప జట్టు 45 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కడప జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఆ జట్టులోని మహమ్మద్ అలీ 57, నరేంద్ర రెడ్డి 30, శ్రీధర్ 20, గోవర్ధన్ రెడ్డి 18, శ్రీకాంత్ 10 పరుగులు చేశారు. అనంతరం 169 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగు దిగిన అనంతపురం ఆపరేషన్ సర్కిల్ జట్టు నిర్ణీత ఓవర్లలో 123 పరుగులు చేసి ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది.

జీవోను ఉపసంహరించుకోవాలి

కడప : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వం పైన వస్తున్న వ్యతిరేకత గురించి భయపడుతూ బ్రిటిష్ వారి కంటే నిరంకుశత్వంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల పైన నూతన సంవత్సర కానుకగా జీవో నంబర్ ఒకటి తీసుకుని వచ్చారని ధర్నాలో వక్తలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఏ. సత్తార్ ఆధ్వర్యంలో ఆదివారం పాత కలెక్టరేట్ ఎదుట జీవో నెంబర్ ఒకటికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు పెడుతున్న మీటింగులకు, ర్యాలీలకు, బహిరంగ సభలకు ఇతర నిరసన కార్యక్రమాలకు అశేషంగా వస్తున్న ప్రజాధరణ చూసి వైసిపి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోందన్నారు. ధర్నాలో టిడిపి నాయకులు లక్ష్మారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, ఎంఆర్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మొగలి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీకటి చార్లెస్, జిల్లా కార్యదర్శి మోపురి ఐవాయరయ్య పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కడప

రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన సంవత్సర కేలండర్‌ను ఆదివారం కడప నగరంలోని ఎర్రముక్కపల్లి సర్కిల్లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యా సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, సంఘం నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు పల్లా బాల చౌడన్న, ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, బొలిశెట్టి వెంకట స్వామి, దొడ్ల వెంకటరమణ, కే. వెంకటసుబ్బన్న, బండి కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు టేకూరి పుష్పాంగద, కాల్వ వాగేష్ కొరముట్ల సుబ్బరాయుడు, పళ్ళ వెంకటసుబ్బయ్య, వెలిగండ్ల వెంకట సుబ్బరాయుడు, 21 డివిజన్ వైసిపి ఇన్చార్జ్ మోతుకూరు సుబ్బరాయుడు నాయకులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ప్రజాశక్తి- కడప అర్బన్

గౌడ్ కులస్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, గుంతకల్లు ఎన్నికల పరిశీలకుడు కుమార్ తెలిపారు. ఆదివారం ఉటుకూరులోని ఎంకే కళ్యాణ మండపంలో గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రవి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కేలండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు మద్దిలేటి కృష్ణమూర్తి, కడప జిల్లా అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్లు దాసరి చిదానందగౌడ్, క్రిష్ణయ్య గౌడ్, వీరబల్లి జడ్పీటీసీ శివరాం గౌడ్, కొమర వెంకట నరసయ్య గౌడ్, రాంమూర్తి గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్,శేషయ్య గౌడ్‌తో పాటు జిల్లాలోని ఈడిగ సంఘీయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాజకిశోర్‌బాబు

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- రిటైర్డు ఎస్‌పి జి.రాజకిశోర్‌బాబు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

దూదేకులు విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి పోలీస్ పతక గ్రహీత, రిటైర్డు ఎస్‌పి జి.రాజకిశోర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో నూర్‌బాష్ దూదేకుల సంక్షేమ సంఘం నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో దూదేకులు అట్టడుగున ఉండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అట్టడుగు నుంచి అభివృద్ధి చెందడానికి విద్య ఏకైక ఆయుధమని తెలిపారు. విద్య ద్వారానే పేదరికాన్ని ఆరికట్టగలమనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు విద్య అవసరాన్ని గుర్తించాల్సి ఉందని తెలిపారు. నూర్‌బాష్ సంఘ సోదరులు దూదేకుల సంక్షేమ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు. దూదేకుల భవన్ అభివృద్ధిని సీరియస్‌గా తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం నూర్‌బాష్ దూదేకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుభాన్ మాట్లాడుతూ దూదేకులు అనేక సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతున్నారన్నారు. భూసంబంధ సమస్యల్లో చిక్కుకున్న దూదేకులు తమను సంప్రదించాలన్నారు. అనంతరం సంఘం జిల్లా కోశాధికారి సిద్ధయ్య మాట్లాడుతూ దూదేకుల సంఘీయుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. పులివెందుల మండలం రామనపల్లికి చెందిన దూదేకులు డోలీ సమస్య పరిష్కారానికి తన వంతు తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. దీంతోపాటు విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం దూదేకుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు పాలగిరి చిన్నపీరయ్య, ఉపా ధ్యాయులు సుభాన్ మాట్లాడుతూ దూదేకుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. సంఘం తీసుకున్న ఏజెండాను అమలు చేయడానిక ముందు వరుసలో ఉన్నామని తెలిపారు. సంఘం బలోపేతానికి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నూర్‌బాష్ దూదే కుల సంక్షేమ సంఘం నాయకులు రిటైర్డు ప్రిన్సిపల్ మస్తాన్, అక్బర్‌అలీ, చెంద్రాయుడు, చెన్నకేశవులు ఖాదరయ్య, అజంతుల్లా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమంలో ఎస్‌టియు పాత్ర ఎనలేనిది

పోరుమామిళ్ల : ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టీయు చేస్తున్న కృషి ఎనలేనిదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్లలో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన ఎస్టీయు భవన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్టీయు పతాకాన్ని, శిలాఫలకాన్ని ఎమ్మెల్సీ, రాష్ట్ర నాయకులు ఆవిష్కరించి, నూతన భవన్‌ను ఉపాధ్యాయులకు అంకితం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయిశ్రీనివాస్, హెచ్. తిమ్మన కార్యక్రమంలో ఎస్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.సదానందంగౌడ్, ఎపి రాష్ట్ర మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోసఫ్ సుధీర్ బాబు,మల్లు రఘునాథరెడ్డి, గాజుల నాగేశ్వరరావు, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, వైసిపి నాయకులు విశ్వనాథరెడ్డి, జడ్‌పిటిసి సత్యనారాయణరెడ్డి, టిడిపి నాయకులు ఎస్‌టియు నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

అట్లూరు : మండలంలోని వరికుంట రోడ్డు పనులకు ఎంఎల్‌సి డి.సి. గోవిందరెడ్డి, ఎంఎల్ఎ డాక్టర్ సుధా ఆదివారం ప్రారంభించారు. సుమారు రూ. 5 కోట్లతో నిర్మించబోయే తారు రోడ్డు పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. వరికుంటకు 2.1 కిలోమీటర్ వరకు తారు రోడ్డును రూ. 1.60 కోట్లతో నిర్మిస్తామన్నారు. కడప నుంచి పోరుమామిళ్లకు వెళ్లే ప్రధాన రహదారి గుజ్జుల వారిపల్లె వరకు రూ.1.60 కోట్లతో 2.1 కిలో మీటర్లు తారు రోడ్డు, సిపి రోడ్డు నుంచి తంబళ్ల గొంది వరకు రూ. 1.80 కోట్లతో 2.2 కిలోమీటర్లు వరకు రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అందూరి రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మాధవరెడ్డి, రెడ్డయ్య, డీలర్ కృష్ణారెడ్డి, పంచాయతీ రాజ్ నాగరాజు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంఎల్‌సి

హాకీలో జిల్లాకు ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలో కడప జిల్లాకు హాకీలో ప్రత్యేక స్థానం ఉందని, క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాణించి జిల్లా పేరును నిలబెట్టాలని శాప్ డైరెక్టర్ మైకేల్ డేనియల్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డిఎస్ఎ) మైదానంలో సబ్ జూనియర్స్ బాలికలు, జూనియర్ బాల , సీనియర్ ఉమెన్ జిల్లాస్థాయి హాకీ జట్టు ఎంపికలు, అండర్ -సబ్ జూనియర్, అండర్ -19 జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. తొలుత క్రీడాకారులను అతిథులు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో డిఎస్ఎ చీఫ్ కోచ్ ఎన్.వి. పి. అమృతరాజ్, హాకీ సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసులు, రిటైర్డ్ హాకీ కోచ్ రమేష్, శేఖర్, సెలక్షన్ కమిటీ సభ్యుడు అనిల్, ఖాదర్, స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌లు, సీనియర్ హాకీ క్రీడాకారులు, హ్యాండ్ బాల్ సెక్రెటరీ లక్ష్మణ్,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శాప్ డైరెక్టర్

మతసామరస్యానికి ప్రతీక పండుగలు

ప్రజాశక్తి - కడప అర్బన్

మతసామరస్యానికి ప్రతీకలు పండుగలు అని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా సంక్రాంతి విందులు ఇవ్వడం ఎంతో హర్షణీయమన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని చెప్పారు. సంక్రాంతికి హిందువులు, రంజాన్‌కు ముస్లింలు, క్రిస్మస్ క్రైస్తవులు కుల మతాలకు అతీతంగా విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో జిలాని బాషా, డాక్టర్ రబ్బానీ బాషా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పుత్తాను సన్మానిస్తున్న సలావుద్దీన్

యువతకు ఉపాధి కల్పించాలి : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. ఆదివారం పాత బస్టాండ్ లోని జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని తరగతుల సామాజిక వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలు పేరుకు మాత్రమేనని, నిధులు మాత్రం నాలుగేళ్లుగా ఖాళీగా ఉన్నాయని చెప్పారు. గతంలో నిరుద్యోగ యువతీ యువకులకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు లభించేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులన్నీ నవరత్నాల పేరుతో దారి మళ్ళించడం ద్వారా కార్పొరేషన్లు ఖాళీగా ఉన్నాయని వాపోయారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ఈ విషయమై గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీసింది అన్నారు. అయినా ప్రభుత్వంలో మార్పు రాలేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించి యువతకు రుణ సదుపాయాలు కల్పించి స్వయం ఉపాధి కల్పించాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్,నాయకులు సుందరయ్య పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసం పెంపొందించేవి క్రీడలు

కడప అర్బన్ : యువత ఆరోగ్యంతో పాటు ఆత్మ విశ్వాసంతో ఉండటానికి చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వాలీబాల్ పోటీలు స్వామి వివేకానంద జయంతిని పుర స్కరించుకుని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో భాగం గా వాలీబాల్ పోటీలు యూత్ హాస్టల్ లోని గ్రౌండ్స్ ప్రాంగణంలో నిర్వ హిం చారు. విజేతగా మరియాపురం టీం నిలిచింది. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. సిబ్బంది ప్రేమానందం పాల్గొన్నారు.

విజేతలకు ట్రోపి అందజేస్తున్న ఎస్ఎస్ఎ పిఒ

లింగ నిర్ధారణ వివరాలు వెల్లడించొద్దు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

లింగ నిర్ధారణ పరీక్షల వివరాలు వెల్లడించరాదని కల్లూరు పిహెచ్సి వైద్యాధికారి శివప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. సర్వోదయ ఇంటెగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (సిర్డ్స్) ఆధ్వర్యంలో ఆదివారం బుడ్డాయపల్లిలో బాలికల సమావేశంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్రావం చేసేవారు, చేయించుకునేవారు, ప్రోత్సహించేవారు చట్టరీత్యానేరస్తులని తెలిపారు. సమాజంలో స్త్రీ, పురుషులు సమానమే అన్నారు. సొసైటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూతురంటే భారం కాదు.. కుటుంబానికి దేవుడిచ్చిన వరం అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిర్డ్స్ కార్యదర్శి చెన్నమ్మ, సభ్యులు చంద్రఓబులరెడ్డి, రమణమ్మ పాల్గొన్నారు.

అనాథశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న యేసు కరుణాలయం అనాథ ఆశ్రమంలోని మానసిక విభిన్నప్రతిభావంతులకు ఆదివారం ముద్దనూరు ఎల్ఎమ్ కాంపౌండ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, అరుణ్, బాబు, ప్రసాద్, పవన్, సుధీకర్, అశోక్, తరుణ్, చిన్న, అనిల్, టోనీ, అఖిల్, ప్రశాంత్, ఆశ్రమ నిర్వాహకులు ఇమ్మానియేలు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న ఎల్ఎంసి యూత్

మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో...

వేంపల్లె : స్థానిక రాజీవ్నగర్ కాలనీలో ఉన్న మదర్థెరిస్సా వృద్ధాశ్రమంలో ఆదివారం టిడిపి కడప పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవి కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంనగర్ కాలనీకి చెందిన వెంకటసుబ్బయ్య కొన్నేళ్లుగా అనాథ వృద్ధులను ఆదుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ సహృదయంతో అనాథ వృద్ధులను అదుకోవాలని కోరారు. అన్నదానం అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్తీక్, దేవేంద్ర, రామచంద్ర, మురళి పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మేదర రవికుమార్

అసమర్థ పాలనను తరిమేద్దాం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అన్ని రకాల ధరలను పెంచి పేదలను పీడిస్తున్న అసమర్థ పాలనను తరిమేద్దామని జమ్మలమడుగు టిడిపి ఇన్ఛార్జి దేవగుడి భూపేష్రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 11వ వార్డులో ఆదివారం ఆయన ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఏరువాక గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాను వివరించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండడం గమనించిన భూపేష్రెడ్డి రోడ్లు వేయలేని అసమర్థ నాయకున్ని ఎన్నుకున్నామని ఆరోపించారు. ఈనెల 27న నారా లోకేష్ యువగళం పేరుతో చేయబోతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండలం ఇన్ఛార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మునాఫ్, మల్లేష్, రామ్మోహన్, బయపు రెడ్డి, రమేష్రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న భూపేష్రెడ్డి

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సత్యసాయి సేవా సంస్థలు, బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అబివృద్ధి సంస్థ (బ్రీడ్) సంయుక్త సహకారంతో స్థానిక మార్కెట్ సత్యసాయిబాబా ఆలయంలో మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్లో ఉచిత శిక్షణనివ్వనున్నారు. ఆ మేరకు పులివెందుల సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జివి రమణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుట్టు శిక్షణకు ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదన్నారు. 19 నుండి 40 సంవత్సరాల్లోపు ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 40 రోజులు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 16 లోగా మార్కెట్ సాయిబాబా గుడిలో తమ ఆధార్ జిరాక్స్ కాపీ, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో అభ్యర్థులు పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. వివరాలకు 94409 79823, 78930 28644, 83338 24403 నంబర్లను సంప్రదించాలన్నారు.

రేపు వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో ఈనెల 10న స్పోర్ట్స్మీట్లో భాగంగా పులివెందుల నియోజకవర్గంలోని పురుషులకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్సిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని సారెడ్డి చంద్రశేఖర్రెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. పోటీలో 15 నుంచి 29ఏళ్ల వయసున్న పురుషులు తమ పేర్లను సోమవారంలోపు నమోదు చేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు 99665 09364 నంబర్ను సంప్రదించాలన్నారు.

ఇంటిపై విరిగిపడిన కరెంట్ స్తంభం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ఒక రేకుల ఇంటిపై విద్యుత్ స్తంభం విరిగిపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. విద్యుత్ స్తంభం విరిగి పడే సమయానికి చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ రేకుల కొట్టంలో వెంకటేష్ అనే వ్యక్తి నివసిస్తున్నారని తెలిపారు. ఆ కరెంట్ స్తంభాలను చాలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారన్నారు. అన్ని స్తంభాలు సరిగాలేవని తెలిపారు. గత నెలలో కొన్ని స్తంభాలు బాగలేవని చెబితే అవునా చూద్దాంలే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. స్తంభం కిందపడిన వెంటనే సంబంధిత అధికారులకు తెలపడంతో వారు విద్యుత్ సరఫరా నిలిపివేశారన్నారు. కొత్త స్తంభం ఏర్పాటు చేయకపోవడంతో ఆ లైన్ వారికి కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నారు. త్వరగా స్తంభాన్ని ఏర్పాటుచేసి కరెంటును పునరుద్ధరణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంటిపై పడ్డ స్తంభాన్ని చూస్తున్న బాధితుడు

అక్రమంగా మట్టి తరలింపు.. పట్టని అధికారులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. కొండలను, గుట్టలను సైతం పిండి చేస్తున్నారు. రాత్రి, పగలూ తేడా లేకుండా మట్టి రవాణా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులే అక్రమార్కులకు సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జగనన్న కాలనీల అభివృద్ధి కోసం మట్టిని తీసుకెళ్తున్నామని, అధికారుల అనుమతితోనే ఇలా చేస్తున్నామని కొందరు అక్రమార్కులు చెబుతున్నారు. రెవెన్యూ, పోలీస్, జల వనరుల శాఖ, భూగర్భ గనుల శాఖ, రవాణా శాఖల మధ్య సమన్వయలోపం కొరవడడడంతో, అధికారుల దృష్టికి అక్రమ రవాణా విషయాన్ని తీసుకొచ్చినా ఎలాంటి చర్యలు లేవని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను అడ్డుకట్టు వేసి సహజ సంపదలను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

చెరువులో మట్టి తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలు

ఒకొక్కటిగా అభివృద్ధి పనులు ప్రారంభం : ఎంపీ

భూమిపూజ చేస్తున్న ఎంపీ అవినాష్రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పట్టణంలో అభివృద్ధి పనులను ఒకొక్కటిగా ప్రారంభిస్తున్నామని కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి తెలిపారు. ప్రొద్దులూరు అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రూ.520 కోట్లు సమకూర్చారని తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం రామేశ్వరం హై ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్నామన్నారు. రూరల్ పరిధిలోని సోములవారిపల్లె బైపాస్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ఎంపీ, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో మార్కెట్ నిర్మాణానికి పనులు ప్రారంభించామన్నారు. పైప్లైన్, ఆర్టిసి బస్టాండు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇవాళ ఫ్లైఓవర్ వంతెన ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, ఈ పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఏడాదిలో వంతెన పనులు పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. ఈ నెలాఖరులో జెఎస్డబ్ల్యు స్టీల్ప్లాంట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేస్తానన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను రెండేళ్లల్లో పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ వంతెన ద్వారా ప్రొద్దుటూరు, స్టీల్ప్లాంట్కు అతి తక్కువ సమయంలో చేరుకుంటారన్నారు. పట్టణ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్స్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపీపీలు, జడ్పిటిసి వైస్ చైర్మన్, కో ఆప్షన్ నెంబర్స్, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్స్ పాల్గొన్నారు.

అధ్వానం చియ్యపాడు-భవానీనగర్ రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని భవాని నగర్, చియ్యపాడు గ్రామాల మధ్య ఉన్న పంట పొలాల రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. గతంలో ఈ మార్గాన ఆర్టీసీ బస్సు తిరిగేది. ప్రస్తుతం బస్సు సర్వీసును నిలిపేశారు. రెండు మూడు చోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. పంట పొలాల్లోని నీరు వెళ్లేందుకు కల్వర్టు లేక గుంతలు పడ్డాయి. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు అవకాశం లేదు. ఈ మార్గాన గ్రామానికి చెందిన రైతులు నిత్యం ప్రయాణిస్తుంటారు. వ్యవసాయ కార్యకలాపాలు పూర్తిగా ఈ దారినే నిర్వహించాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

దెబ్బతిన్న రోడ్డు

యాదవులు రాజకీయంగా ఎదగాలి : చల్లా

మాట్లాడుతున్న చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

యాదవులు రాజకీయంగా ఎదగాలని సీమాంధ్ర బిపి సంక్షేమ ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆకాంక్షించారు. యాదవుల ఆత్మీయ సమ్మేళనం.. అఖిల భారత యాదవ మహాసభలను ఆదివారం ఆటోనగర్లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వామపక్షాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉద్యోగుల ఎమ్మెల్సీ అభ్యర్థి సందే మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ 1924 ఏప్రిల్ 17న యాదవ సంఘం స్థాపించారని తెలిపారు. భారతదేశంలో పశుపోషణ, వ్యవసాయం మీదనే ఆధారపడి యాదవ జాతి జీవించేదన్నారు. యాదవుల్లో ఐక్యత లేకనే జాతి అణగారి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో యాదవులంతా కలిసి ట్రస్ట్ను ఏర్పాటు చేసి పదిమందికి సాయం చేయాలన్నారు. తద్వారా యాదవుల పిల్లలు చదువుకోగలరని తెలిపారు. ఏ పార్టీ గుర్తించకపోయినా, యాదవులకు టిక్కెట్లు కేటాయించక పోయినా స్వతంత్రంగా నిలబడి మన సత్తా చూపించాలన్నారు. యాదవుల కమ్యూనిటీ బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలను కలుపుకునిపోతే రాజకీయంగా రాష్ట్రస్థాయిలో మెజార్టీ సీట్లు సాధిస్తామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ట్రస్టుకు తన వంతుగా రూ.50వేలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దోపిడీ, నిరంకుశత్వాన్ని నిలువరించినందుకు మన పాత్ర ఎంతుందో చూసుకోవాలన్నారు. బిసిల చేతుల్లో రాజ్యాధికారం లేకపోవడం వల్లనే అణగారిపోతున్నారన్నారు. మీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించి 2023 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని నాగరాజు కోరారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల్లోని యాదవ్ జిల్లా అధ్యక్షులు, పెద్ద ఎత్తున యాదవులు పాల్గొన్నారు.

పొరుగు రాష్ట్రాల కంటే ఎపిలోనే ధరలు అధికం

ప్రజాశక్తి - వేంపల్లె

పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువగా ఉన్నాయని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్ర ప్రదేశ్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ కు రూ.6-7 వరకు ఎక్కువగా ఉందన్నారు. బాదుడే బాదుడు అన్న రీతిలో ఎపి ప్రభుత్వం ధరలను పెంచిందన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే పొరుగు రాష్ట్రాల కంటే తక్కువ ధరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తామని గతంలో జగన్ చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పడంతోపాటు మడమ తిప్పారని విమర్శించారు. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర ఎపిలో కర్ణాటక కంటే రూ.10.42, తమిళనాడు కంటే రూ.9.60, ఒరిస్సా కంటే రూ.9.20, పుదుచ్చేరి (యానం) కంటే రూ.15.59 ఎక్కువగా ఉందన్నారు. లీటర్ డీజిల్ ధర ఆంధ్రప్రదేశ్ లో కర్ణాటక కంటే రూ.12, తమిళనాడు కంటే రూ.6, ఒరిస్సా కంటే రూ.5.39, పుదుచ్చేరి కంటే రూ.13.35 ఎక్కువగా ఉందన్నారు. ఇందుకు కారణం వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్డు సెస్సుగా పేర్కొన్నారు. వ్యాట్ పెట్రోల్ మీద 33 శాతం, డీజిల్ మీద 22.25 శాతం వేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అనేక రాష్ట్రాలు వ్యాట్ శాతం తగ్గించినప్పటికీ వైసిపి ప్రభుత్వం తగ్గించలేదన్నారు. అంతేగాక జగన్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్, డీజిల్ మీద రూ.4 అదనపు వ్యాట్, రూ.1 రోడ్డు సెస్సు విధించిందని వివరించారు. పెట్రోల్, డీజిల్పై వ్యాట్ శాతం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అదనపు వ్యాట్, రోడ్డు సెస్సును వెంటనే ఉపసంహరిచుకోవాలని కోరారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎన్.తులసిరెడ్డి

'ఒంటేరు'కు సన్మానం

ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని సన్మానిస్తున్న భాషా ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -కడప అర్బన్

పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి భాషా ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఆదివారం నగరంలోని స్కౌట్ హాలులో స్లాట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఒంటేరు శ్రీనివాసరెడ్డి తమకు మద్దతు తెలిపిన సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షుడు అంకాల్ కొండయ్య గాండ్లపర్తి శివానంద రెడ్డి, భోగా గంగాధర్ పల్లా భాస్కర్, సాయి కుమార్, జింకా శేకర్,రఫీ, వెంకట్రామరెడ్డి ఆపస్ సుబ్బారాయుడు, ఎస్ టి ఎస్ సి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివార్జున, శివ శంకర్ రెడ్డి, రాజశేఖర్, సురేంద్ర, ప్రవీణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లవర్తి శివానందరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ మ్యాచ్లు ప్రారంభం

ప్రజాశక్తి - కడప

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎం.వెంకటశివారెడ్డి

కడపలోని వై.ఎస్. రాజారెడ్డి స్టేడియంలో సి కె నాయుడు ట్రోఫీ లో భాగంగా ఆదివారం ఆంధ్ర- చండీగర్ మ్యాచ్ను ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. వెంకట శివారెడ్డి ప్రారంభించారు. ఇరుజట్ల క్రీడాకారులను వెంకట శివారెడ్డి, ఏసీఎస్ సౌజన్ కన్వీనర్ సంజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రెడ్డి ప్రసాద్ పరిచయం చేసుకున్నారు. క్రీడా స్ఫూర్తితో బ్యాటింగ్ బౌలింగ్లో రాణించి ఉన్నత స్థాయి క్రికెట్లో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ముని కుమార్ రెడ్డి, రెహమాన్, మహేంద్ర రెడ్డి, ఏసీఎస్ చదువు అకాడమీ పరిపాలన అధికారి ఏ. శ్రీనివాసులు పాల్గొన్నారు. **చండీగర్ 186 పరుగులకు ఆల్ అవుట్..** క్రికెట్ ట్రోఫీ లో ఆంధ్ర –చండీగర్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఆంధ్ర ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలి ద బ్యాటింగ్ కొద్దిగా జట్టు 53.2 ఓవర్లలో 186 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ చెట్టులోని యువరాజ్ చౌదరి అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శించి 128వంతులను ఎదుర్కొని ఎనిమిది బౌండరీలు, ఆరు సిక్సర్లతో 101 పరుగులు చేశారు. ఆంధ్ర జట్టులోని గిరినాథ్ రెడ్డి అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. మరో బౌలర్ ఆంజనేయులు 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన ఆంధ్ర జట్టు మొదటి రోజు ఆట ముగిసిన సమయానికి 32 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 68 వరకు చేసింది. ఆ జట్టులోని మహిప్ కుమార్ 41 (నాట్ అవుట్), వంశీకృష్ణ 22 (నాట్ అవుట్) పరుగులు చేశారు.

ఐకమత్యంతోనే గౌడ సంఘం అభివృద్ధి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఐకమత్యంతోనే ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కడప రోడ్డులో ఉన్న సాయి కళ్యాణ మండపంలో ఈడిగ గౌడ సంక్షేమ సంఘం క్యాలెండర్ను ఆ సంఘం అధ్యక్షులు కొండయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా వరప్రసాద్ మాట్లాడుతూ గౌడ సోదరులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. తాలూకా సంఘం అధ్యక్షులు కొండయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ సంక్షేమ సభ్యులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర్యనారాయణ,ఈడిగ గౌడ సంక్షేమ సంఘం జై కృష్ణ గౌడ్, వెంకటసుబ్బయ్య గౌడ్, మురళినాథ్ గౌడ్, మధు, అనంతపురం జిల్లా గౌడ సంఘం నాయకులు కిరణ్కుమార్గౌడ్, జెడ్పిటిసి రెడ్డమ్మ, కాటమయ్య గౌడ్ ఆంజనేయులు గౌడ్, భూపాల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - దువ్వూరు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ భూమిరెడ్డి చంద్రశేఖర్

వైదుకూరు హెచ్సిసి హాస్పిటల్ వైద్యసిబ్బంది ఆదివారం దువ్వూరు పోలీస్ క్వార్టర్స్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైద్యులు భూమిరెడ్డి చంద్రశేఖర్ తెలిపారు. శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. దువ్వూరు పరిసర ప్రాంతాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. మోకాలి నొప్పులు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్సిసి వైద్య సిబ్బంది, శ్రీ వినాయక ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక ఆచార్ల కాలనీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం వద్ద ఆదివారం రాణీ తిరుమల దేవి డిగ్రీ కాలేజి కరస్పాండెంట్ తరుణెందు శేఖర్, ప్రొద్దుటూరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జి.వి.సుజన్రెడ్డి, కె.చరణ్లక్ష్మి, ఇ.సాయిప్రసాద్, కె.చక్రధర్, ఎం.ఎ.మహిర్, వై.హరీష్కుమార్ వైద్య సేవలను అందించారు. కాలనీ వాసులు స్పందించి సహకరించారు. ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమానికి రాణీ తిరుమల దేవి డిగ్రీ కాలేజి విద్యార్థులు వాలంటీర్స్గా సేవలను అందిచారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, ఆలయ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాణాన్ని కాపాడడం వైద్యుని ప్రాథమిక లక్ష్యం

ప్రజాశక్తి - కొండాపురం

ప్రాణాన్ని కాపాడడమే వైద్యుని ప్రాథమిక లక్ష్యమని ప్రముఖ గుండె జబ్బుల నిపుణుల డాక్టర్ చంద్రమౌళిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఎపి గ్రామీణ వైద్యుల జిల్లాస్థాయి సమావేశం ఆదివారం ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అన్నవరం మహదేవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎపి గ్రామీణ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు పాపన్న హాజరయ్యారు. విశిష్టఅతిథిగా డాక్టర్ చంద్రమౌళిరెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. దాన్ని సేవగా భావించాలన్నారు. రోగిని దేవుడుగా భావించి వైద్యసేవలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాధారణంగా వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగులకు ఇవ్వవలసిన సూచనలు వివరించారు. మలేరియా గుర్తింపుపై నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. గొంతునొప్పి, ఊహించకుండా వచ్చే ఆయాసం గుండెజబ్బు(హర్ట్ఎటాక్)కు చిహ్నం కావచ్చునని తెలిపారు. డాక్టర్ మహదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందిస్తున్న వైద్యులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. వారికి తగిన పారితోషికం ఇవ్వాలని కోరారు. ఆ మేరకు కార్యాచరణతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్యుల సంఘం ఏర్పడిందన్నారు. మన కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రంగయ్య ఆర్ఎంపి వైద్యుల క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్రావు, కొండాపురం అధ్యక్షులు, తొండూరు, బలపనూరు, ముద్దనూరు, సింహాద్రిపురం, నందిమండలం, చిలంకూరు, చెన్నూరు, జిల్లా నలుమూలల నుండి గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న డాక్టర్ చంద్రమౌళిరెడ్డి

ఉమ్మడి జిల్లా జనరల్ కౌన్సిల్ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఉమ్మడి కడప జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఫిబ్రవరి 8, 9 తేదీలలో ప్రొద్దుటూరు పట్టణంలోని ఎన్జిఒ హోమ్లో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు తెలిపారు. కడప నగరంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంలో జిల్లా జనరల్ కౌన్సిల్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయికరణ కార్పోరేటీకరణ చేస్తుందని పేర్కొన్నారు. హిందీ భాషను బలవంతంగా రాష్ట్రాలపై రుద్దుతోందని ఫెడరల్ హక్కులను కాల రాస్తుందన్నారు. కార్యక్రమంలో పీడీయస్యు నగర నాయకులు మురళీకృష్ణ, తరుణ్, విగ్నేష్, రాజశేఖర్, లోకేష్, విష్ణు అజయ్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 198 న్యాయ విజ్ఞాన సదస్సులు

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లావ్యాప్తంగా 198 న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించినట్లు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప, విభిన్న ప్రతిభావంతులు ట్రాంజెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, డిస్టిక్ పంచాయతీ ఆఫీస్, ఎన్జీవోస్, పారా లీగల్ వాలంటరీలు సహకారంతో జిల్లా వ్యాప్తంగా 198 న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించామన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రసాద్ కోలా సౌజన్యంతో సూర్య డ్యాన్స్ అకాడమి మదనపల్లి చెందిన చిన్నారులచే డి.సూర్యకుమార్, డ్యాన్స్ మాస్టర్ శిష్య బృందంచే జానపదం, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అదిగో అల్లదిగో శ్రీ హరివాసము, గందశిరి వనమాలి, మేఘాలు ఈవేళ చిన్నుకలే రావాలా, ముద్దుగారే యశోదా, బృందావనానికి చిందులు వేసే, జై బాలయ్య, బంగారా బంగారా, పిట్టల దొర వంటి పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు